
మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

## జడ్పీ చైర్మన్ సరితమ్మ తొలి విజయం..

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామలింగేశ్వర కాంళ్లే




**గద్వాల, డిసెంబర్ 17 :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో జెడ్పీచైర్మన్ సరితమ్మ క్యాంపు ఆఫీసు నందు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామలింగేశ్వర కాంళ్లే ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా పరిషత్ చైర్మన్ గద్వాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సరితమ్మ ఎన్నికల ప్రచారంలో భాగంగా చేనేత కార్మిక సంఘం నాయకులకు ఇచ్చన మాట ప్రకారం చేనేత కార్మిక సమస్యలు నడిగడ్డ నేతన్నల సమస్యలపైన తెలంగాణ రాష్ట్రప్రభుత్వానికి తెలియజేద్దాం చేనేత పరిశ్రమను చేనేత కార్మికులను ఆదుకుంటామని ఆనాడు హమి ఇవ్వడం జరిగింది. కావున ఇక్కడి నడిగడ్డ చేనేత కార్మికుల సమస్యలను చేనేత సంఘం నాయకులతో తెలుసుకుని అదే విధంగా చేనేత కార్మికులకు కొనసాగుతున్న సంక్షేమ పథకాలు త్రిఫ్ట్ ఫండ్ చేనేత మిత్ర నేతన్న భీమా సంక్షేమ పథకాలను కొనసాగించాలని సంబంధిత చేనేత జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి సరితమ్మ తీసుకెళ్లడం జరిగింది. తక్షణమే సరితమ్మ వినతి మేరకు మంత్రి చేనేత అధికారులతో రివ్యూ మీటింగు ఏర్పాటు చేసుకుని చేనేత కార్మికులకు సంబంధించిన సంక్షేమ పథకాలకు బడ్జెట్‌ను తక్షణమే విడుదల చేయాలని ఆదేశించడం జరిగింది. అదే విధంగా 2008 లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికుల కొరకు ఇచ్చినటువంటి 50 ఎకరాల హ్యాండ్లూమ్ పార్కును అభివృద్ధి చేసే దిశగా ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులేస్తున్న సందర్భంగా ఇందుకు సంపూర్ణంగా సహకరిస్తున్న సరితమ్మకి నడిగడ్డ చేనేత కార్మికుల పక్షాన హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం నాయకులు రామకృష్ణ, చిన్ని నాగరాజు, పగడాకుల శంకర్, పోతు వీరేశ్, మ్యడం వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిపారవశ్యంతో పులకించిన పుట్టపల్లి..!

- ఘనంగా పోచమ్మదేవాలయం ప్రారంభం,బొడ్రాయి ప్రతిష్ఠాపన
- హాజరైన ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యే,ప్రజాప్రతినిధులు

**దేవరకద్ర,డిసెంబరు 17ప్రభాతవార్త:** కౌకుంట్ల మండలం పుట్టపల్లిలో ఆదివారం గ్రామదేవత పోచమ్మ నూతన దేవాలయాన్ని ప్రారంభించారు. అలాగే అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాటు ధ్వజస్థభం, బొడ్రాయి ప్రతిష్ఠాపన పూజా కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. దీంతో పుట్టపల్లి భక్తిపారవశ్యంతో పులకించి పోయింది. గ్రామంలో ఒక్కసారిగా పవిత్ర వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా దేవాలయంలో వివిధ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



పూజ చేస్తున్న ఎమ్మెల్యే మధుసూధన్‌రెడ్డి

**ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యేల పూజలు..**

ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మధుసూధన్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి,బిజేపి నాయకుడు కొండ ప్రశాంత్‌రెడ్డి తదితర ప్రజాప్రతినిధులు హాజరై పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ఎమ్మె ల్యే,మాజీ ఎమ్మెల్యే,ప్రజాప్రతినిధులను నిర్వహకులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్ర మంలో ఆయా గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు,ప్రజలు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల

## గువ్వల నీ జాడేదీ..!

- అధికార అహంకారమే నేటి దుస్థితికి కారణమా..!
- అధికారం ఉంటేనే ప్రజలు గుర్తుంటారా...!
- దిక్కుతోచని స్థితిలో బీఆర్ఎస్ క్యాడర్...



**అచ్చంపేట, డిసెంబర్ 17 ప్రభాతవార్త:** తనని నమ్మిన నాయకులు, కార్యకర్తల నమ్మకాన్ని ఒమ్ము చేసి మీ వెంటే ఉంటానంటూ హామీలు గుప్పించి కంటికి కూడా కనిపించకుండా, నియోజకవర్గానికి రాకుండా ఎక్కడో మకాం వేయడం నాయకుడి లక్షణమా అంటూ నమ్మిన కార్యకర్తలే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయి. కానీ ఎన్నికల్లో గెలుపోటములు సహజమేనని, గెలిచిన... ఓడిన ప్రజల మధ్యలో ఉండి ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచుకొని మీ వాడినై మీకు తోడుంటానని, మీ ప్రాంతాన్ని అభివృద్ధి పర్చేందుకు అహర్నిశలు కృషి చేస్తానని చెప్పిన మాటలన్ని పబ్బం గడుపుకోవడానికేనా అన్న అనుమానాలు నమ్మిన కార్యకర్తల్లో వ్యక్తమవుతున్నాయి. నా రూటే.. సపరేట్ అంటూ కార్యకర్తలను సైతం దుర్భషలాడుతూ అభివృద్ధి కావాలా, వద్ద అంటూ నన్ను గెలిపిస్తేనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ప్రసంగాలు చేస్తూ ఒక్కసారిగా ఓటమి చవి చూడటంతో ఎన్నికల ఫలితాల నుంచి నేటి వరకు కూడా నియోజకవర్గంలో కాలిమోపకపోవడంలో అంతార్యమేమిటి. ఓటమి చెందిన నియోజకవర్గ ప్రజలతో కలిసి మెలిసి ఉంటూ నాపై నమ్మకం ఉంచి ఓట్లేసి గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ కొన్ని నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యే అభ్యర్థులు ప్రజల్లో ఉంటే... అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాత్రం ఎన్నికల ఫలితాల్లో ఓటమి పాలుకావడంతో నాగర్‌కర్నూల్‌లో నిర్వహించిన ఎన్నికల కౌంటింగ్ కేంద్రం నుంచి నేరుగా హైదరాబాద్‌కు వెళ్లారు. నియోజకవర్గంలోని ప్రజలు, కార్యకర్తలను కలువడానికి మాత్రం నేటి వరకు కూడా నియోజకవర్గానికి రాకపోవడమేమిటని కొందరు చర్చించుకుంటున్నారు. అధికారంలో ఉన్నప్పుడు నేనున్నానని హామీలు ఇస్తూ ప్రజలపై, కార్యకర్తలపై విరుచుకుపడటమే ఆయన అచ్చంపేట నియోజకవర్గానికి రాకపోవడడానికి కారణమా అంటూ పలువురు చర్చించుకుంటున్నారు.

అధికారం ఉన్న లేకపోయిన ప్రజలతో మమేకమై ఉంటూ ప్రజాస్వామ్య బద్ధంగా పాలన కొనసాగించి ఉంటే ఓటమి పాలైన నియోజకవర్గంలో ప్రజలతో కలిసి ఉండేవారని, తాను నిర్వహించిన ఒంటెద్దు పోకడ పాలన, గర్వంతో కూడిన వ్యవహారం నిర్వహించడంతోనే నియోజకవర్గానికి రావడం లేదనే విమర్శలు బహాటంగానే వినిపిస్తున్నాయి. ఎన్నికల సమయంలో గ్రామాల్లో నాకు మెజార్టీ రాకపోతే మీ తాటా తీస్తా... మీ అంతూ చూస్తా అంటూ బెదిరింపులకు పాల్పడుతుండటంతో ఆయన వెంటే ఉన్న నాయకులు జీర్ణించుకోలేని పరిస్థితి నెలకొనడంతో సైలెంట్‌గా ఉంటూ వెన్నుపోటు పొడిచారనే చర్చలు వినిపిస్తున్నాయి. ఎన్నికల ఫలితాల అనంతరం మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మండల స్థాయి నాయకులకు ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయని పరిస్థితి ఎదురవుతోంది. నమ్మిన కార్యకర్తలే ఫోన్‌లు లిఫ్ట్ చేయకపోవడంతో 9 ఏళ్ల పాలనలో ఎంత విసిగిపోయారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అచ్చంపేట నియోజకవర్గంలోని ప్రజలు బీఆర్ఎస్ పాలన పోవడంతో అచ్చంపేటకు స్వాతంత్ర్యం వచ్చిందని ఇక్కడి ప్రజలు స్వేచ్ఛగా ఎక్కడైన మాట్లాడే హక్కు కల్పించుకున్నామని అనుకుంటున్నారు. అధికారంలో ఉన్నప్పుడు గువ్వల వెంట ఉన్న చోట మోటా లీడర్లు అధికారులను, వ్యాపారులను భయభ్రాంతులకు గురి చేసి మాకు కావాల్సింది ఇవ్వకపోతే ఎమ్మెల్యేకు చెప్పి మీ అంతు చూస్తామని బెదిరింపులు చేస్తూ తమ అవసరాలను తీర్చుకున్నారని, అలాంటి దౌర్భగ్యమైన దుస్థితి అచ్చంపేటకు దూరం కావడం ఈ ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**కాంగ్రెస్‌లోకి చేరేందుకు బీఆర్ఎస్ నాయకుల మంతనాలు...**

అసెంబ్లీ ఎన్నికల్లో అచ్చంపేట నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనకు రాష్ట్ర ప్రజలు చరమగీతం పాడటంతో 9ఏళ్ల అధికారంలో ఉండి చెలాయించిన బీఆర్ఎస్ నాయకులు ఒక్కసారిగా అధికారం పోవడంతో చెరువులో ఉన్న చేప పిల్లను ఒడ్డున వేసిన చందంగా వాళ్ల పరిస్థితి మారడంతో తాము చేసిన బెదిరింపులతో మాకు ఎక్కడ అన్యాయం జరుగుతుందోన్న అనుమానంతో కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు తమ సన్నిహిత వర్గాల మంతనాలు కొనసాగిస్తున్నారని విశ్వసనీయ సమాచారం. దీంతో కాంగ్రెస్ పార్టీలో ఉన్న మండల నాయకులు గతంలో మమ్మల్ని నానా ఇబ్బందులకు గురి చేశారని, ఇప్పుడు అధికారం రాగానే మళ్లీ కాంగ్రెస్ పార్టీలోకి వస్తే మాకు తీరని అన్యాయం జరుగుతుందని, ఎన్నికల తర్వాత రావాల్సిన అవసరం లేదని ముక్కుసూటిగా అదినాయకులకు వివరించడంతో బీఆర్ఎస్ నాయకుల ఆశలపై నీళ్లు చల్లినట్లవుతోంది. దీంతో దిక్కుతోచని స్థితిలో బీఆర్ఎస్ నాయకులు ఉండి ఎలాగైనా పార్టీలో చేరి అధికారం వైపు నడవాలనే ఆశతో కొట్టుమిట్టాడుతూ ముందుకు సాగుతున్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కాదు.. నేటి నుండి ప్రజా భవన్..!

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్17, ప్రభాతవార్త :** ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వాలు ఎమ్మెల్యేలకు క్యాంపు కార్యాలయాలు నిర్మిస్తారని, అలాంటి క్యాంపు కార్యాలయాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు గాను నేటి నుండి ప్రజాభవన్ గా మార్చడం జరిగిందని, ఏ సమస్య ఉన్న నేరుగా వచ్చి కలువవచ్చని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. ఆదివారం ముందుగా క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించి గృహ ప్రవేశం చేశారు. అనంతరం క్యాంపు కార్యాలయ ఆవరణలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో అహంకారినికి ఆత్మగౌరవానికి జరిగిన మధ్యలో ప్రజలందరు ఆత్మగౌరవం వైపు నిలబడి గెలిపించారని ఈ గెలుపు నా ఒక్కడిది కాదని ప్రజలందరి గెలుపుగా భావిస్తున్నామన్నారు. గత 5 సంవత్సరాల నుండి క్యాంపు కార్యాలయానికి వచ్చిన ప్రజలందరు నేడు ఒక్క రోజుల్లోనే వచ్చారన్నారు. గత ప్రభుత్వంలో మాజి మంత్రి నిరంజన్ రెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి మాటున అవినీతి, భూకబ్జాలపై విచారణ జరిపి దుర్వినియోగమైన ప్రజాధనాన్ని ప్రజలకు పంచుతామన్నారు. మాజి మంత్రి నిరంజన్ రెడ్డి తన బినామి పేరు మీద అగ్రికల్చర్, ఆర్టికల్చర్‌లో సబ్సిడి లోన్లు తీసుకుని తరువాత తన పిల్లల మీదకు మార్చుకోవడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. వివిధ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులలో జరిగిన అవినీతిపై విచారణ జరిపి ప్రజల ముందు ఉంచుతామన్నారు. కాంగ్రెస్ పార్టి గెలిచిన వార్డుల్లో టెండర్స్ పిలువలేదు కాని ఇప్పుడు మున్సిపాలిటి చైర్మన్ ప్రోటోకాల్స్ గురించి మాట్లాడుతున్నారని తప్పకుండా రిటన్ గిఫ్ట్ ఇస్తామన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోని వచ్చిన వెంటనే 2 హామీలను ప్రారంభించుకోవడం జరిగిందని, ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి చూపుతామన్నారు. గుడ్ మార్నింగ్ వార్డు అనే పేరు మీద పట్టణంలోని ప్రతి వార్డులో ప్రతి ఇంటింటికి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడం జరుగుతుందని, చిట్యాల డబుల్ బెడ్ రూం ఇండ్ల వద్ద సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాటిని కూడా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రజా భవన్‌గా మారిన క్యాంపు కార్యాలయంలో పార్టికి సంబంధించిన ఏ కార్యక్రమాన్ని నిర్వహించబోమని పార్టిలో చేరికలు వంటివి పార్టి కార్యాలయంలో నిర్వహిస్తామని కండువాలు సైతం అక్కడే కప్పడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు.

**జరిగిన ఎన్నికల్లో ప్రజలు ఆత్మగౌరవానికి పట్టం కట్టారు....**

**గుడ్ మార్నింగ్ వార్డు పేరు మీద వార్డులో నెలకొన్న సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తాం ....**

**100 రోజుల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తాం ....**

**రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు శివసేనారెడ్డి**

**ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**100 రోజుల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తాం...**

**రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు శివసేనారెడ్డి**

రాష్ట్ర వ్యాప్తంగా గత ప్రభుత్వంలో జరిగిన అన్యాయాలను చూసి కాంగ్రెస్ పార్టికి పట్టం కట్టారని రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు శివసేనారెడ్డి అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి బిఆర్ఎస్ నాయకులు ఎలాగైన ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని , సీఎం రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం రోజునే రెండు గ్యారెంటీలను అమలు చేయడం జరిగిందని, కాంగ్రెస్ పార్టిలో అనుభవాలు గల కలిగిన నాయకులు మేధావులు ఉన్నారని రాబోయే 100 రోజుల్లో ఇచ్చిన గ్యారెంటీలన్నింటిని అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టి జిల్లా అధ్యక్షులు తైలం శంకర్ ప్రసాద్, మండల అధ్యక్షులు తిరుపతయ్య, మాజి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీనివాస్ గౌడ్,కౌన్సిలర్ చీర్ల సత్యం సాగర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్లను ఆదుకుంటాం ఎమ్మెల్యే శ్రీహరి..

**నారాయణపేట ప్రతినిధి,డిసెంబరు 17 ప్రభాతవార్త:**డిసెంబర్17 పెన్షనర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ సత్యసాయి మందిరంలో అధ్యక్షుడు బి. గోపాలం అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ పెన్షనర్స్ అందరికి శుభాకాంక్షలు తెలియజేస్తూ మాఅమ్మ కూడా ఒకపెన్షనర్ అని, నాయకు మీ బాధలు బాగా తెలుసని మీకొరకు ఏ సహాయం చేయడానికి అయినా సిద్ధంగా ఉన్నానని, మీరందరు నేను ఎమ్మెల్యేగా ఐదు సంవత్సరాలు పని చేయాలని, మీ దీవెనలు అవసరమని ఆయన తెలుపుతూ మీ భవన నిర్మాణం కొరకు ఒక నెలలోగా పట్టణంలో మీకు రెండు వందల గజాల స్థలాన్ని కేటాయిస్తానని హామీ ఇస్తున్నానని ఆయన తెలిపారు. అధ్యక్షుడు బి. గోపాలం మాట్లాడుతూ డిఎస్ నకార ఇండియాలోని పెన్షన్‌దారుల కొరకు పదవి విరమణ పొందిన తర్వాత వారికి గౌరవం, మర్యాదలకు హామీ కొరకు సుప్రీంకోర్టులో పిటిషన్ వేయగా, 1982 డిసెంబర్ 17న సుప్రీంకోర్టు కీలకమైన తీర్పు ఇచ్చిందని, ఆ రోజు నుండి ప్రతిసంవత్సరం 1983 డిసెంబర్ 17న పెన్షనర్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామని, పెన్షనర్స్ అనుభవం గల మేధావులుగా రాణించారని వారి సలహాలు సూచనలు ప్రభుత్వానికి అవసరమని ఆయన తెలిపారు. పింఛన్ అనేది ఒక బహుమానం కాదని, యజమాని సంకల్పం, గతంలో అందించిన సేవలకు చెల్లింపులు, ఇది సామాజిక ఆర్థిక న్యాయం, ప్రాథమిక హక్కు అని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అధ్యక్ష, కార్యదర్శులు బి.గోపాలం, బి.భాస్కర్ అందజేశారు. అలాగే 100 మంది పెన్షనర్లను ఎమ్మెల్యే శ్రీహరి శాలువా, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు బి.గోపాలం, బి.భాస్కర్, కోశాధికారి సిద్ధిలింగయ్య, ఉపాధ్యక్షుడు సూర్యప్రకాష్, జి.నాగప్ప, బి.సంజన,విద్యావతి,నర్సమ్మ,నారాయణరెడ్డి,చందులాల్,తులసప్ప,గోవింద్, రాఘవేందర్‌రావు,సయ్యద్‌మౌలానా,మల్లికార్జున్,హేమలత,కొంతమంది రిటైర్డ్ ఎంప్లాయిస్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను సన్మానించిన పెన్షనర్లు

## శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్

**చిన్నచింతకుంట,డిసెంబరు 17 ప్రభాతవార్త :** తిరుమల తిరుపతి వెంకటేశ్వరుడి ప్రతిరూపంగా కొలవబడుతున్న శ్రీ కురుమూర్తి స్వామిని ఆదివారం జిల్లా కలెక్టర్ రవినాయక్ దంపతులు దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకుని కొండపై గల ముఖంద్వారా వద్దకు రాగానే ఆలయ మర్యాదలో భాగంగా జిల్లా కలెక్టర్ దంపతులకు ఆలయ ఈఓ మదనేశ్వర్‌రెడ్డి అర్చకులు మంగళవాయిద్యాల నడుమ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అక్కడినుంచి నేరుగా స్వామివారి ప్రధానాలయంలో శ్రీకురుమూర్తి స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వేద పండితులు జిల్లా కలెక్టర్ దంపతులకు ఆశీర్వచనలు అందించారు. ఉద్దాల మండపానికి చేరుకొని స్వామివారి పాదుకలను తాకి పునీతులయ్యారు. జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దార్ సి. కృష్ణయ్య, మండల గిర్దావర్లు తిరుపతి, శశికిరణ్, ఆలయ సిబ్బంది శివానందచారి, శ్రీకర్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



## యాదవులకు న్యాయం చేస్తా..!

**వీలైనంత త్వరగా గొర్రెలను పంపిణీ చేసేలా చూస్తా**

**ఎమ్మెల్యే యెన్న శ్రీనివాస్‌రెడ్డి భరోసా**



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న యాదవులు

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 17 ప్రభాతవార్త :** గత ప్రభుత్వ హయాంలో గొర్రెల కోసం డిడిలను కట్టిన ప్రతి యాదవ సోదరుడికి న్యాయం చేస్తానని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. నియోజకవర్గంలోని యాదవులు ఆదివారం మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రం అందజేశారు. యాదవ సంఘం సభ్యులు ఈ సందర్భంగా ఆయన యాదవ సంఘం సభ్యులతో మాట్లాడుతూ నాణ్యమైన గొర్రెలను అందించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన చెప్పారు. నెలలు గడిచినా గత ప్రభుత్వం మీగోసను పెడచెవిన పెట్టిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ప్రజల సంక్షేమం కోసం పనిచేసే ప్రజా ప్రభుత్వం కాబట్టి, మీసమస్యలను పరిష్కరించేందుకు వీలైనంత త్వరగా చర్యలు తీసుకుని మేలు రకమైన గొర్రెలను పంపిణీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తామని ఆయన చెప్పారు. కార్యక్రమంలో శాంతయ్య యాదవ్, నర్సింహులు యాదవ్, వెంకటేష్ యాదవ్, వెంకటయ్య యాదవ్, జి.గోవింద్‌యాదవ్, కోట్ల నర్సింహులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సేవలకు నోచుకోని 30 పడకల ఆసుపత్రి..!

**కోట్లు వెచ్చించి భవనం పూర్తి చేశారు..**

**గత ప్రభుత్వ హయాంలో హడావిడిగా ప్రారంభోత్సవం**

**తాత్కాలికంగా పిహెచ్‌సి సేవలు**

**30 పడకల ఆసుపత్రిపై దృష్టి సారించాలని ఎమ్మెల్యేకు**

**ఏకరువు పెడుతున్న మండల ప్రజలు**

**ఉప్పునుంతల,డిసెంబరు 17 ప్రభాతవార్త :** కోట్ల వ్యయంతో 30 పడకల ఆసుపత్రి భవన నిర్మాణం పూర్తి చేశారు. సాధారణ ఎన్నికల ముందు అప్పటి ఎమ్మెల్యే, ప్రస్తుత మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు హడావిడిగా ఆసుపత్రి భవనం ప్రారంభించారు. వైద్య విధాన పరిషత్ పరిధిలోకి రావడంతో మెరుగైన వైద్య సేవలు అందుతాయని మండల ప్రజలు ఎన్నో ఆశలతో ఉన్నప్పటికి, ఆశలు అడియాశలు అయ్యాయని చెప్పవచ్చు. ప్రారంభోత్సవం రోజు వివిధ ఆసుపత్రి నుంచి సిబ్బందిని తీసుకొచ్చి ప్రస్తుతం ఆసుపత్రికి డాక్టర్‌ను నియమించడం జరిగిందని, వారిని గౌరవించి వైద్య సేవలు తీసుకోవాలని వైద్య ఉన్నతాధికారులు ఎన్నో ప్రగల్భాలతో ప్రసంగాలు ఇచ్చారు. ప్రసంగాలకు, పొగడ్తలకే మిగిలిపోవడంతో మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి ఆధ్వర్యంలో మొక్కుబడిగా వైద్య సేవలు అందుతున్నాయి. 30 పడకల ఆసుపత్రిలో 24 గంటలు వైద్య సేవలు అందిస్తామని వైద్య విధాన పరిషత్తు ఉన్నతాధికారులు ప్రజలకు చెవిలో పువ్వులు పెట్టారు. అదేరోజు 2023 సాధారణ ఎన్నికల నోటిఫికేషన్ రావడం, ఎన్నికలు పూర్తయినప్పటికి నేటివరకు వైద్య విధాన పరిషత్తు వారి సేవలు కనమరుగయ్యాయి. ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే నల్లమల్ల ముద్దుబిడ్డ స్థానిక నాయకులు అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ప్రత్యేక దృష్టి సారించి ఉప్పునుంతలలో ఉన్న 30 పడకల ఆసుపత్రిలో వైద్య సేవలు అందే విధంగా చొరవ తీసుకోవాలని మండల ప్రజలు ఏకరువు పెట్టుకుంటున్నారు. భవన నిర్మాణ పనులలో పూర్తిగా నాణ్యత లోపించిందని చెప్పినప్పటికి సదరు కాంట్రాక్టర్ విడిచిపెట్టిన పనులు పూర్తి చేశారు. భవన నిర్మాణ పనులపై స్థానిక ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ చొరవ తీసుకొని సదరు కాంట్రాక్టర్ పట్ల చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పవచ్చు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన పనులలో సదరు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై ఇష్టానుసారంగా పనులు చేపట్టారని, అచ్చంపేట ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని సీఎం దృష్టికి తీసుకెళ్లి న్యాయ విచారణ చేపట్టాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి ఎదురుచూసి 30 పడకల ఆసుపత్రిలో వైద్య సేవలు అందక సుదూర ప్రాంతాలకు వెళ్లవలసి వస్తుందని, సరిపడ వైద్యులను, సిబ్బందిని నియమించి మండల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి సేవలు కాకుండా వైద్య విధాన పరిషత్ వారి వైద్య సేవలు అందే విధంగా చొరవ తీసుకోవాలని మండల ప్రజలు ఎమ్మెల్యేలకు ఏకరువు పెట్టుకుంటున్నారు. ప్రారంభోత్సవం జరిగిన వరకే మిగిలిపోయిందని, వెంటనే దృష్టి సారించి 30 పడకల ఆసుపత్రి ద్వారా మండల ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.




ఉప్పునుంతలలో మెరుగైన సేవలు అందని 30 పడకల ఆసుపత్రి



కాంట్రాక్టు సిబ్బందిచే మందుల పంపిణీ



మరుగున పడ్డ బెడ్లు

## కల్వకుర్తి అభివృద్ధికి కృషి చేస్తా...

- కార్మిక, కర్షక ఉద్యోగ సంఘాలకు అండగా ఉంటా...
- నియోజకవర్గంలో విద్య, వైద్యం, ఉపాధి కల్పనకు పెద్దపీట
- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, డిసెంబర్ 17 ప్రభాతవార్త:**కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని టీఎస్ యూటీఎఫ్ భవన్‌లో జరిగిన ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని విద్యార్థులకు నాణ్యమైన విద్య, ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తన ప్రధాన లక్ష్యం కల్వకుర్తి సమగ్రాభివృద్ధిని ఆయన సూచించారు. 100 పడకల ఆసుపత్రిని పూర్తి చేసి కల్వకుర్తి నియోజకవర్గ పరిసర ప్రజలకు ఉన్నతమైన వైద్యులతో మెరుగైన వైద్య సదుపాయాలు అందించడమే తన కర్తవ్యమన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా నియోజకవర్గంలోని రైతాంగానికి సాగునీరు అందించేందుకు కృషి చేస్తానన్నారు. గత ప్రభుత్వంలో అపరిష్కృతంగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తల, భవన నిర్మాణ రంగ సమస్యలను పరిష్కరిస్తానని ఆయన అన్నారు. నియోజకవర్గంలో నిర్వహించే అక్రమ ఇసుక రవాణాను అరికడుతానన్నారు. అంగన్‌వాడీ,



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

- మిగతా2లో..

### వేచి చూస్తాం... ప్రజా సమస్యలపై

# పోరాటాలకు సిద్ధం..

- జలాల హక్కులపై ముఖ్యమంత్రి దృష్టి సారించాలి...
- బీఆర్ఎస్ నేత మాజీ మంత్రి డాక్టర్ నాగం జనార్ధన్‌రెడ్డి



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 17 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల బాధ్యత చేపట్టడం జరిగిందని, 100 రోజుల్లో 6 గ్యారెంటీలను అమలు చేస్తామని స్పష్టం చేసిన సందర్భంలో 100 రోజుల వరకు వేచి చూస్తామని, ప్రభుత్వ వైఫల్యాలపై, ప్రజల సమస్యలపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధమని బీఆర్ఎస్ నేత మాజీ మంత్రి డాక్టర్ నాగం జనార్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజల తీర్పును శిరసావహిస్తామని, కొంత మంది కార్యకర్తలు, నాయకులు కొంత మెరుగ్గా పనిచేసి ఉంటే నియోజకవర్గంలో బీఆర్ఎస్ విజయం సాధించి ఉండేదని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటామని, ప్రజా సమస్యలపై ప్రతిపక్ష పార్టీగా ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. అన్ని గ్రామాలకు బస్సులను పునరద్ధరించి ప్రజా రవాణాన్ని మెరుగుపర్చాలన్నారు. కొంత కాలం ప్రభుత్వానికి సమయం ఇచ్చిన తర్వాత కూడా హామీలను అమలు చేయకపోతే కార్యచరణ ప్రకటిస్తామని తెలిపారు. సమావేశంలో నాయకులు అర్థం రవి, లక్ష్మయ్య, బాలగౌడ్, కుర్మయ్య, కృష్ణారెడ్డి, సంతోష్‌రావు, భీముడు, అహ్మద్ పాషా, సత్యం, వెంకటస్వామి, డిష్ రాజు తదితరులు ఉన్నారు.

### ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు

# చేయాలని ఎమ్మెల్యేకు వినతి...



**కొత్తకోట, డిసెంబర్ 17, ప్రభాతవార్త :** కొత్తకోట పోలీస్ స్టేషన్లో ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని స్థానిక పోలీసులు అమలు చేయడం లేదని ఎస్ఎఫ్ఐ, విద్యార్థి సంఘాల నాయకులు ఆవేదన చెందుతూ మీ ద్వారా ఫ్రెండి పోలీసింగ్ విధానాన్ని అమలు చేయాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వివరిస్తూ ఆదివారం కొత్తకోట పోలీస్ స్టేషన్ కు పిర్యాదు చేయడానికి వెళ్తే ఎఎస్ఐ సాగర్ మాపట్ల దురుసుగా ప్రవర్తించి మా మనోభావాలు దెబ్బతీ సేవిధంగా మాట్లాడారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సై లేకపోవడంతో ఇంచార్జి బాధ్యత వహిస్తున్న ఎఎస్ఐ ఏ మాత్రం మర్యాదలు లేకుండా బుధవారం రండని చెప్పడం విడ్డురంగా ఉందని వివరించారు. గత 5 సంవత్సరాల నుండి ఇక్కడే విధులు నిర్వర్తిస్తూ అక్రమ సంపాదనకు అలవాటు పడ్డారని అలాంటి వారిని ఇక్కడినుండి బదిలీ చేయాలని ఎమ్మెల్యే ను కోరారు. దానికి ఎమ్మెల్యే స్పందిస్తూ తప్పనిసరిగా ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని అమలు చేసి అందరికీ న్యాయం జరిగే విధంగా పోలీస్ స్టేషన్ వ్యవరించే దిశగా పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మొగిలి, గ్రాడ్యుయేట్ అసోసియేషన్ సెక్రటరీ భరత్ తదితరులు పాల్గొన్నారు.

### నా గెలుపు కోసం కృషి చేసిన

# ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు ధన్యవాదాలు..

**మంత్రి జూపల్లి కృష్ణారావు**



**వీపనగండ్ల, డిసెంబర్ 18, ప్రభాతవార్త :** వీపనగండ్ల మండల పరిధిలోని బొల్లారం గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, జిల్లా ఎం. పీ. టీ. సీల ఫోరం అధ్యక్షుడు ఇం ద్రకంటి వెంకటేష్ మర్యాదపూర్వ కంగా మంత్రి జూపల్లి కృష్ణారా వును కలవడం జరిగింది. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టనందుకు పూల బోకే ఇచ్చి శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ నా విజయం కోసం కష్టపడిన ప్రతి కాంగ్రెస్ కార్యక ర్తలు నా మదిలో ఉంచుకుంటానని ప్రజాభివృద్ధితోపాటు కాంగ్రెస్ కార్యకర్తలు కూడా నా వంతుగా సహా యం చేసి అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా అన్నారు. భారీ మెజారిటీతో గెలిపించిన వీపన గండ్ల మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బొలా ్లరం ఎంపీటీసీ కవిత కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నారాయణరెడ్డి, సుదర్శన్ రెడ్డి, బాల్ రెడ్డి, ధనుంజయుడు, తదితరులు పాల్గొన్నారు.

### టీపీసీసీ ప్లానింగ్ కమిటీ

# కన్వీనర్‌ను కలిసిన యువ న్యాయవాది..



**కొత్తకోట, డిసెంబర్ 17, ప్రభాతవార్త:** కొత్తకోట మండలం వడ్డేవాట గ్రామానికి చెందిన యువ న్యాయవాది మునగారి కృష్ణ ఆదివారం టీపీసీసీ ప్లానింగ్ కమిటీ కన్వీనర్ మాజీ పార్లమెంటు సభ్యులు మల్లు రవిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో గడీల పాలనను అంతమొందించేందుకు మీ పాత్ర ఆమోగమని సంతోషం వ్యక్తం చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో 12 స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం అందులో మీ ప్రచారం మీ వ్యూహ రాజకీయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి మీరు చేసిన ఎన్నికల ప్రచారం దానికి తగిన ఫలితం ఈ రోజు కళ్ళముందు కనిపిస్తుందని మీలాంటి సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీకి ఎంతో అవసరమని రాజకీయ అంశాలను పంచుకున్నారు.

# క్యాంపు కార్యాలయం ప్రారంభం..

**ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



**పెబ్బేరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయాన్ని ఆదివారం స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ప్రారంభించారు. అనంతరం కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చి నందని.. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. నిరు పేదల సంక్షేమమే ధ్యేయంగా పరి పాలన అందిస్తామని తెలిపారు. వన పర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగా ల్లో అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కారుపాకుల వెంకట్రాములు, ఎద్దుల విజయవర్దన్ రెడ్డి, నాయకులు యాపర్ల రామ్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, రమణ, రంజిత్ కుమార్, రాముడు, తిరుపతయ్య యాదవ్, దయాకర్ రెడ్డి, జగదీ శ్వర్ రెడ్డి, నరసింహా, సత్యనారాయణ రెడ్డి, కోటేశ్వర్ రెడ్డి, భరత్ కుమార్, బాలకిష్టయ్య, గోనెల ఎల్ల య్య తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మ రక్షణకు కరాటే అవసరం: ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 17 ప్రభాతవార్త :** ఆత్మరక్షణకు కరాటే విద్య ఉపయుక్తంగా ఉంటుందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా రైస్‌మిల్లు అసోసియేషన్ భవనంలో జరిగిన 2వ జాతీయ స్థాయి కరాటే, కుంగ్‌ఫూ చాంపియన్‌షిప్ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసి విజేతలను బహుమతులు అందజేసి విజేతలను అభినందించి ప్రసంగించారు. విద్యార్థి దశలో ఇలాంటి శిక్షణ పిల్లలకు అందిస్తే జీవితంలో క్రమశిక్షణను అలవర్చుకోవడం జరుగుతుందని దానివలన ఉన్నత శిఖరాలకు ఎదిగి మంచిపేరు సంపాదించుకోవాలని కోరారు. కార్యక్రమంలో కోటకదిర నర్సిం హులు, శివశంకర్, రామకృష్ణ, ఎం. ప్రవీణ్‌కుమార్, రాజు పాల్గొన్నారు.

**క్రీడలతో ఆత్మస్థైర్యం...**

క్రీడలు మానసిక ఒత్తిడిని తగ్గించి, ఆత్మస్థైర్యం పెంపొందిస్తాయని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం మహబూబ్‌నగర్ క్రీడా మైదానంలో జరిగిన జి. రాజేంద్రప్రసాద్ స్మారక అథ్లెటిక్ పోటీలలో ముఖ్య అతిథిగా పాల్గొని బహుమతుల ప్రధానోత్సవం చేశారు. అనంతరం 10 కి.మీ. పరుగుపందెం పోటీలను ప్రారంభించి ప్రసంగించారు. ఆరోగ్యాన్ని పెంపొందించడానికి ఆటలు ఎంతో మేలు చేస్తాయని, క్రీడలు ఆలోచనా శక్తిని పెంపొందిస్తాయని ఆయన ఈ సందర్భంగా అన్నారు. కార్యక్రమంలో జి. శరత్‌చంద్ర, ఆనంద్‌కుమార్, సాదిక్‌అలీ, శ్రీనివాస్, నర్సింహా, సునిల్‌కుమార్, రమేష్‌కుమార్, క్రీడాకారులు పాల్గొన్నారు.

**క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేసిన ఎమ్మెల్యే యెన్నం**



క్రీడాకారులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి



క్రీడాకారులకు పథకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

# మన్యంకొండలో ధనుర్మాసం పూజలు ప్రారంభం..

- జనవరి 15 వరకు వ్రత మహోత్సవాలు
- ప్రతిరోజు తెల్లవారుజామున తిరుప్పావై పాశురపఠనం
- ప్రతిరోజు 5.30నుండి రాత్రి 7.30వరకు దర్శనాలు

**దేవరకద్ర, డిసెంబరు 17 ప్రభాతవార్త:** మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఆదివారం ధనుర్మాసం పూజలు ప్రారంభమయ్యాయి. ప్రతి ఏడాది దేవస్థానంలో సాంప్రదాయరీతిలో నెల రోజులపాటు ధనుర్మాసం పూజలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ దేవస్థానంలో ధనుర్మాసం పూజలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా తెల్లవారుజామున పురోహితులు స్వామి వారికి ప్రత్యేక విశేష అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అలాగే గోదాదేవి అలపించిన తమిళంలోనున్న తిరుప్పావై పాశురాలను పఠించారు. నిత్య అర్చనలు నిర్వహించారు. వచ్చే ఏడాది జనవరి 15 వరకు ఈ పూజలను నిర్వహిస్తారు. ఈ సందర్భంగా స్వామివారిని వివిధ ఆభరణాలు, పూలతో శోభాయమానంగా అలంకరించారు. దీంతో స్వామి వారు అలంకరణలో భక్త కోటికి దర్శనిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మయ్య, పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానందచారి, సిబ్బంది సుదర్శన్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మన్యంకొండలో పాశురాలను పఠిస్తున్న అర్చకులు



అలంకరలో వెంకటేశ్వరస్వామి వారు

**ప్రతిరోజు 5.30నుండి రాత్రి 7.30వరకు దర్శనాలు..**

మన్యంకొండ దేవస్థానంలో ధనుర్మాసం సందర్భంగా భక్తుల దర్శనాల వేళల్లో మార్పులు చేశారు. స్వామి వారి ఆరగింపు కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆ మార్పులు చేశారు. దేవస్థానంలో ఈ మాసంలో ప్రతి రోజు ఉదయం 5.30నుండి రాత్రి 7.30 వరకు స్వామి వారి దర్శనం ఉంటుందని దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజులు తెలిపారు. కావున భక్తులు ఈ విషయాన్ని గమనించి దేవస్థానానికి సహకరించాలను వారు కోరారు.

# మృతుల కుటుంబాలకు అండగా నిలిచిన డీఎన్ఆర్...

**-కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, మాధారం గ్రామ సర్పంచ్ ధ్యాప నికిల్‌రెడ్డి**



మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**ఊర్కొండ, డిసెంబర్17 ప్రభాతవార్త:** ఆపదలో ఉన్న వారికి అపన్నహస్తం అందించి ఆత్మబంధువుగా నిలుస్తున్నారు కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, మాధారం గ్రామ సర్పంచ్ ధ్యాప నికిల్‌రెడ్డి. ఊర్కొండ మండలం మాధారం గ్రామానికి చెందిన తెలుగు చంద్రయ్య, కటిక నిరంజన్, కొత్తపల్లి రమేష్, కటిక బాలమ్మలు అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. మృతుల కుటుంబ సభ్యులకు ధ్యాప నికిల్‌రెడ్డి ప్రగాఢ సానుభూతి వ్యక్తపరుస్తూ మృతుల కుటుంబాలకు అండగా నిలువాలనే సదుద్దేశ్యంతో ప్రతి కుటుంబానికి రూ.5వేల చొప్పున ఆర్ధిక సహాయాన్ని సమకూర్చారు. మృతుల కుటుంబాలను గ్రామ కాంగ్రెస్ నాయకులు, డీఎన్ఆర్ యువసేన సభ్యులు పరామర్శించి ధ్యాప నికిల్‌రెడ్డి సమకూర్చిన ఆర్థిక సహాయాన్ని అందించి మృతుల కుటుంబాలకు ధ్యాప నికిల్‌రెడ్డి ఎల్లప్పుడు అండగా నిలుస్తారని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామస్తులకు, మండల ప్రజలకు ఎళ్లవేళలా అండగా నిలుస్తూ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి తోడ్పాటునిస్తున్నారని వారు పేర్కొన్నారు. మండల, గ్రామ ప్రజలు బాధలో ఉన్నారంటే వారికి ముందుగా గుర్తొచ్చేది డీఎన్ఆర్ అని, ప్రజల శ్రేయస్సు కోసం పరితపిస్తూ వారి ఉన్నతికి కృషి చేస్తున్న గొప్ప వ్యక్తి డీఎన్ఆర్ అని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, డీఎన్ఆర్ సభ్యులు తదితరులు ఉన్నారు.

# అంజన్న బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే..

**కనివిని ఎరుగని రీతిలో ఉత్సవాలు నిర్వహించాలని సూచన**

**ఈ నెల 24 నుంచి 30వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు**



పడమటి ఆంజనేయస్వామి
బ్రహ్మోత్సవాల పోస్టర్‌లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

**నారాయణపేట ప్రతినిధి, డిసెంబరు 17 ప్రభాతవార్త :** పట్టణంలోని పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్స వాలకు సంబంధించిన పోస్టర్లను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆవిష్కరించారు. జడ్పీ ఛైర్‌పర్సన్ వనజ ఆంజనేయులుగౌడ్, ఎంపిపి వనజాదత్తు, ఈఓ శ్యాంసుందరాచారితో కలిసి పోస్టర్లను లాంఛ్ చేశారు. ఈ సందర్భంగా 24వ తేదీ నుంచి 30వ తేదీవరకు జరగనున్న పడమటి ఆంజనేయస్వామి ఉత్స వాలను కనివిని ఎరుగని రీతిలో నిర్వహించాలని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 25వ తేదీన ప్రభోత్స వం, 26వ తేదీన రథోత్స వం, 27వ తేదీన పాల ఉట్లు జరగనున్నాయి. పిరమిడ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శాఖాహార ర్యాలీని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో నేతలు చంద్రకాంత్‌గౌడ్, గోపాల్‌రెడ్డి, కోళ్ళ వెంకటేష్, కావలి తాయప్ప, కావలి శ్రీహరి, గణేష్‌కుమార్, రవికుమార్, కల్లూరి రవికుమార్, కావలి రాజేందర్, నూరుద్దిన్, ఫయాజ్, కల్లూరి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాములు వారి అక్షింతలకు ఘనస్వాగతం..



స్వామివారి అక్షింతలకు స్వాగతం పలుకుతున్న మహిళలు



స్వామివారి అక్షింతలను తలపై మోస్తున్న హిందూ బంధువులు

**చిన్నచింతకుంట, డిసెంబరు17 ప్రభాతవార్త:** అయోధ్య సీతారాములస్వామి అక్షింతల శోభాయాత్ర కన్నుల పండుగగా కొనసాగింది. ఆదివారం ఉత్తరప్రదేశ్ రాష్ట్రం అయోధ్య నుంచి పాలమూరు జిల్లాలోని ఆయా మండలాలకు శ్రీరాముల వారి అక్షింతలు రావడంతో మండల కేంద్రంలో స్వామివారి అక్షింతలకు హిందూ బంధువులు మంగళ వాయిద్యాల నడుమ, మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకుతూ శోభయాత్ర మండల కేంద్రంలోని పురవీధుల గుండా కొనసాగింది. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ నాయకులు మాట్లాడుతూ శ్రీరాములు వారి అక్షింతలు ఎంతో పవిత్రమైనవని ప్రతిహిందూ బంధువులు స్వామివారి అక్షింతలను స్వీకరించాలని కోరారు. మండలంలోని ఆయా గ్రామాలకు శ్రీరాములవారి అక్షింతలను పంపిణీ చేస్తామని, విహెచ్‌పి నేతలు తెలిపారు. జనవరి 22, 23, 24 తేదీలలో శ్రీరాముల వారి అక్షింతలను తమ ఇంట్లో ఉంచి అఖండ దీపారాధనతో భక్తి శ్రద్ధలతో పూజించాలని కోరారు. హిందూ బంధువులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# అలంపూర్ జోగులాంబ ఆలయాన్ని అగ్రగామిగా నిలుపుతాం..



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలసి జ్ఞాపికను అందజేసిన ఆలయ ప్రధాన అర్చకుడు మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్

**ఇటిక్యాల, డిసెంబరు 17 ప్రభాతవార్త :** అలంపూర్ జోగులాంబ అమ్మవారి ఆలయాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దే బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుందని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, జోగులాంబ ఆలయ ప్రధాన అర్చకుడు ఆనంద్‌శర్మ హైదరాబాద్‌లోని సీఎం నివాస గృహంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని వారు కలిశారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డికి జోగులాంబ అమ్మవారి జ్ఞాపిక, అమ్మవారి ప్రసాదాలను అందజేశారు. ఈసందర్భంగా జోగులాంబ అమ్మవారి ఆలయానికి సుదూర ప్రాంతాల నుండి తరలి వచ్చే భక్త యాత్రికుల సౌకర్యార్థం చేపట్టాల్సిన వివిధ పనులను సీఎం రేవం త్‌రెడ్డి, ఏఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే అలంపూర్ జోగులాంబ ఆలయాన్ని కుటుంబ సమేతంగా దర్శించుకుంటామని, దేవాదాయ శాఖ పర్యాటక శాఖ, పురాతత్వశాఖ, ఉన్నత అధికారులతో సమీక్ష నిర్వహిస్తానని హామీ ఇచ్చారు.

### ఘనంగా జాతీయ పెన్షనర్ దినోత్సవం..



**కల్వకుర్తి, డిసెంబర్ 17 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలో జాతీయ పెన్షనర్ దినోత్స వాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం (టీఎస్‌జీఆర్ఈఎ) ఆధ్వర్యంలో పెన్షనర్ దినోత్స వాన్ని పెన్షనర్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కల్వకుర్తి ఉప కోశాధికారి (ఎస్టీఒ) విజయ్‌కుమార్ పాల్గొని అనంతరం 8 మంది సీనియర్ పెన్షనర్లను ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా ఎస్టీఒ విజయ్‌కుమార్ మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీఎస్‌జీఆర్ఈఎ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి కూన కృష్ణయ్య, కోశాధికారి విజయ్‌భాస్కర్, సంయుక్త అధ్యక్షులు అబ్దుల్ కరీంతో పాటు పెన్షనర్లు పాల్గొన్నారు.

### మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మున్సిపల్ ఛైర్మన్



**కల్వకుర్తి, డిసెంబర్17 ప్రభాతవార్త:** కల్వకుర్తి నియోజకవర్గం లోని ఆమనగల్లుమున్సిపాలిటికి చెందిన వస్పులవెంకటేష్ అనారోగ్యంతో మృతి చెందారు. మృతుడి కుటుంబాన్ని ఆదివారం కల్వకుర్తి మున్సిపల్ ఛైర్మన్ ఎడ్మసత్యం పరార్శించి మృతదేహంపై పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఎడ్మ కిష్టారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా మృతుడి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయం అందించి అండగా నిలుస్తారని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వస్పుల మాన య్య, మిడ్జిల్ జెడ్పీటీసీ భీమయ్యగౌడ్, ఆమనగల్లు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి, మాజీ సర్పంచ్ అశ్విత్, ముత్తయ్య, వస్పుల రంజిత్, రాములు, బద్ది వెంకటేష్ ఉన్నారు.

### మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు

**వెల్దండ, డిసెంబర్17 ప్రభాతవార్త:** హైదరాబాద్-శ్రీశైలం జాతీయ ప్రధాన రహదారిపై కొట్ర గేటు సమీపంలో శనివారం సాయంత్రం కారు-బైక్ ఎదురెదురుగా ఢీ కొన్న సంఘటనలో హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్ రోడ్డుకు చెందిన కొరివి రాకేష్‌బాబు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి కొరివి రాంబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం. మృతుడు కొరివి రాకేష్‌బాబు హైదరాబాద్‌లో కారుమెకానిక్‌గా పనిచేస్తుండేవాడు. పని నిమిత్తం కల్వకుర్తి ప్రాంతానికి వస్తున్న క్రమంలో కొట్ర గేటు సమీపంలో కారు-బైక్ ప్రమాదంలో మృతి చెందాడని, కారు డ్రైవర్ కూచకుళ్ల రుక్మాకర్‌రెడ్డిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

### మహిళా మెడలో బంగారు

### పుస్తెలాతాడు చోరీ... పోలీసులకు ఫిర్యాదు..



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 17 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో చోరీ చేసిన ఘటన ఆదివారం ఉదయం 9.30 గంటల సమయంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే బిజినేపల్లి మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన చాకుల అలివేలమ్మ, కుటుంబ సభ్యులతో కలిసి నాయినంపల్లి మైసమ్మ దగ్గరకు వెళ్లడానికి నాగర్‌కర్నూల్ బస్టాండ్‌లోకి వచ్చి సెప్షల్ బస్సు ఎక్కుతున్న క్రమంలో ఎక్కువగా రద్దీ ఉండటంతో వెనుక ఉన్న గుర్తు తెలియని వ్యక్తి మెడలో ఉన్నటువంటి 4 తులాల పుస్తెల తాడును లాక్కొని పారిపోయాడు. అది గమనించిన అలివేలమ్మ లబోదిబోమంటూ బోరున విలపిస్తూ ఆవేదన వ్యక్తం చేస్తూ కన్నీటి పర్యంతమైంది. అనంతరం బాధితురాలు నాగర్‌కర్నూల్ పీఎస్‌లో ఫిర్యాదు చేసింది.

## సౌత్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ ప్రారంభం..

**బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారు శాంతికుమార్**

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 17 ప్రభాతవార్త :** కరాటేతో ఆత్మరక్షణతో పాటు శారీరక దృఢత్వం ఏర్పడుతుందని బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారు శాంతికుమార్ తెలిపారు. జడ్చర్ల మున్సిపాలిటీలో సౌత్ ఇండియా ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ పోటీలను రిబ్బన్ కట్‌చేసి కరాటే ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మ రక్షణతోపాటు కరాటే శారీరక దృఢత్వానికి దోహదపడుతుందన్నారు. ఆటలు, పోటీలు అనేవి క్రమశిక్షణను నేర్పుతుందని, తల్లిదండ్రుల పట్ల, గురువుల పట్ల ఎంతో గౌరవాన్ని కలిగిస్తాయన్నారు. క్రమశిక్షణ కలిగిన ఒక క్రీడాకారుడు నిజ జీవితంలో అన్నింటిని ఎదుర్కొనే సత్తా కల్గిన వారుగా తయారవుతారని పేర్కొన్నారు. తల్లిదండ్రులు, గురువులు సరైన విధంగా క్రీడాకారులను ప్రోత్సహిస్తే ఒక సింధు, ఒక కోహ్లీలాగా అవుతారని చెప్పారు. టోర్నమెంట్ నిర్వహించిన నిర్వాహకులను కరాటే మాస్టర్లను అభినందించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.




## ఆలిండియా పోటీలకు పాలమూరు విశ్వ విద్యాలయం జట్లు ..

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 17 ప్రభాతవార్త :** సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఆలిండియా పోటీలకు పాలమూరు విశ్వ విద్యాలయం జట్లు పయనమయ్యా యి. పియు ఆర్చరీ జట్టు విభా గం లో ఎన్. విష్ణువర్ధన్, ఆర్.సుజాత 50 మీటర్ల విభాగంలో పాల్గొనను న్నారు. బ్యాడ్మింటన్ విభా గంలో ఎడ్వార్డ్, జగదీష్, శివకృష్ణ, ఎండి జమీరుద్దిన్, మహేష్ ఆర్చరి గురు కాశి యూనివర్సిటీ పంజాబ్, షటిల్ బ్యాడ్మింటన్ పోటీలో వేలూరు ఇని స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తమిళనా డులో జరిగే సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో పాల్గొననున్నట్లు యూనివర్సిటీ పిడి శ్రీనివాసులు తెలిపారు. పోటీలు ఈనెల 19 నుంచి 24 వరకు జరగనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా పిడి శ్రీనివాసులు, ఎంవిఎస్ కళాశాల పిడి సత్యభాస్కర్‌రెడ్డి, క్రీడాకారులకు ట్రాక్‌సూట్, టీం యూనిఫామ్ అందజేశారు. కార్యక్రమంలో శారద, మన్యం, నరేష్ పాల్గొన్నారు.

## జనవరి 15 వరకు వ్రత వేడుకలు..

**-ప్రతిరోజు దేవాలయాలలో తెల్లవారుజామున తమిళ తిరుప్పావై పాశురపఠనం**

**దేవరకద్ర,డిసెంబరు 17 ప్రభాతవార్త:** జిల్లాలో ఆదివారం నుండి పవిత్ర ధనుర్మాసం పూజలు ప్రారంభమయ్యాయి.ప్రతి ఏడాది ఆయా వైష్ణవ దేవాలయాలలో సాంప్రదాయరీతిలో నెల రోజుల పాటు ఈ ధనుర్మాసం వ్రత పూజలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందు లో భాగంగానే ఈ ఏడాది కూడ ఆయా దేవాలయాలలో ధనుర్మాసం పూజలు ప్రారంభమ య్యాయి.ఈ సందర్భంగా తెల్లవారుజామున పురోహితులు దేవతామూర్తులకు ప్రత్యేక విశేష అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.అలాగే గోదాదేవి రచించిన తమిళంలోనున్న తిరుప్పావై పాశురాలను పఠించారు.నిత్య అర్చనలు నిర్వహించారు.

**సం క్రాంతి పండుగకు నెల రోజు ముందు..**

సం క్రాంతి పండుగకు నెల రోజు ముందు ఈ ధనుర్మాసం వస్తుంది.సూర్యుడు ధనుస్సు రాశి లో ప్రవేవించడంతో ఈ మాసం ప్రారంభం అవుతుంది.అలాగే సూర్యుడు మకరరాశిలోకి ప్రవే శించిన రోజున ఈ మాసం ముగుస్తుంది.ఈ మాసంలో విష్ణుమూర్తి మధుసూధనుడు పేరున పూజలందు కొంటారని చెబుతారు.ఈ మాసంలో గోదాదేవి శ్రీరంగనాథుడిని పూజించి,కీర్తించి వరించిందంటారు. అందుకే పెళ్ళికాని యువతులు ఈ మాసంలో పూజలు చేయడానికి ఎక్కువగా ఆసక్తి కనబరు స్తారు.ఈ మాసంలో గోదాదేవి రచించిన తమిళంలోనున్న తిరుప్పావై పాశురాలను అర్చకులు పఠిస్తా రు.నెల రోజులు ప్రతి రోజు ఒక పాశురం చొప్పున అర్చకులు పఠిస్తారు.వచ్చే ఏడాది జనవరి 15 వరకు ఈ పూజలను నిర్వహిస్తారు.ఈ సందర్భంగా దేవతామూర్తులను వివిధ ఆభరణాలు,పూలతో శోభాయమానంగా అలంకరించారు.దీంతో దేవతామూర్తులు అలంకరణలో భక్త కోటికి దర్శనిచ్చా రు.ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాలప్రజలు,అర్చకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అలంకరణలో శ్రీదేవిభూధేవి సమేతంగా స్వామివారి దర్శనం

**దేవరకద్ర,డిసెంబరు 17 ప్రభాతవార్త:** జిల్లా లోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీవెం కటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు తిరుచ్చిసేవపై స్వామివారిని ఊరే గించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు. ఈ సందర్భంగా దేవస్థానం గ ర్భగుడి నుండి దేవస్థానం ముందున్న రథ మండపం వరకు శ్రీదేవిభూధేవి సమేతంగా స్వామివారి తిరుచ్చిసేవను నిర్వహిం చారు. పురోహితుల వేధమంత్రాలు,భక్తుల హరినామశ్చరణ,కాగడాల వెలుతురు లో స్వామివారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భక్తులు భక్తిపార వశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు,తదితర పూజలను నిర్వహించారు.అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిధ పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.

**అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు..**

మన్యంకొండలో తిరుచ్చిసేవ సందర్భంగా స్వామి వారు తిరుచ్చిసేవపై శ్రీదేవిభూధేవి సమేతంగా ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు,బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మయ్య,పాలకమండలి సభ్యులు,పర్యవేక్షకుడు నిత్యానందచారి,సిబ్బంది సుదర్శన్,నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపి జితేందర్‌రెడ్డికి మాతృవియోగం

**పలువురు ప్రముఖుల సంతాపం**



**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 17 ప్రభాతవార్త :** బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు, మహబూబ్‌నగర్ మాజీ ఎంపి జితెందర్‌రెడ్డి మాతృమూర్తి ఆదివారం కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఈశ్వరమ్మ మృతి చెందడంతో వారి ఇంట్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. కాగా ఆమె మృతిపై పలువురు బిజెపి నేతలు ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి బిజెపి నాయకులు పార్టీ శ్రేణులు హైదరాబాద్ చేరుకుని పార్థివ దేహాన్ని సందర్శించారు. బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ హైదరాబాద్‌లోని జితెందర్‌రెడ్డి నివాసానికి చేరుకుని ఈశ్వరమ్మ పార్థివదేహం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు.

## రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు , సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

**గద్వాల ప్రతినిధి డిసెంబర్ 17, ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ రితిరాజ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు గద్వాల్ పట్టణం దౌదర్‌పల్లి నందు ఎస్సై సుకూర్ ఆధ్వర్యంలో షిటీమ్, పోలీస్ కళాబృందం వారు ప్రజలకు, యువకులకు రోడ్డు సేఫ్టీ ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడం వల్ల జరిగే అనర్థాలు గురించి, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, మూఢనమ్మకాలు, షీటీమ్స్ గురించి డయల్ 100 ప్రాముఖ్యత గురించి, బాధిత మహిళలకు భరోసా కేంద్రం అందిస్తున్న సేవల గురించి, పోలీస్ చట్టాల గురించి, సిఈఐఆర్ వినియోగం గురించి ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రహదారులపై వాహనదారులు ప్రయాణిస్తున్నప్పుడు ట్రాఫిక్ రూల్స్‌ను పాటిస్తూ సైన్ బోర్డును గమనిస్తూ వెళ్లాలని అన్నారు. రోడ్డు నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని, మనం బయటకు వెళ్లినప్పుడు మనకోసం మన భార్య, పిల్లలు ఎదురు చూస్తుంటారనే విషయాన్ని గమనించాలని అన్నారు. వాహనదారులు రోడ్డు పై వెళ్తున్నప్పుడు పరిమిత వేగంలో వెళ్లాలని, ద్విచక్ర వాహనాదారుడు ఎల్మెంట్ ధరించాలని, కార్లలో ప్రయాణిస్తున్నప్పుడు సీటు బెల్టు ధరించాలని అన్నారు. ప్రజల సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి ఉచితలకు ఆశతో మోసపోవద్దు అని, ఈ మెయిల్ లేదా మెసేజ్‌లో సామాజిక మాధ్యమాల్లో ప్రకటన కనిపించిన జాగ్రత్త పడండి అని





బ్యాంకులో ఇటువంటి అత్యవసర మార్గాన్ని సృష్టించి మిమ్మల్ని సైబర్ నేరగాళ్లు మోసగిస్తారని గుర్తించాలని అన్నారు. పాన్‌కార్డును అప్డేట్ చేసుకోవడం కోసం క్రింది లింక్‌ను క్లిక్ చేయండి లాంటి మెసేజ్‌లను ఎవరు కూడా స్పందించవద్దని సూచించారు. బాధితులు సైబర్ నేరంనకు వెంటనే 1930 కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. అపరిచిత వ్యక్తుల పట్ల అనుమానం ఉన్నా వెంటనే పోలీసు వారి డయల్ 100 కి కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఎవరైనా మహిళలు, విద్యార్థినిలు వేధింపులకు గురైతే పోలీసు షీ టీం నెం.8712670312 కు ఫోన్ కాల్ లేదా వాట్సప్ మెసేజ్ ద్వారా సమాచారం అందిస్తే వేధింపులకు గురి చేసే వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాదమ్మ, షిటీమ్ కళాబృందం సభ్యులు, హన్మంతు, కృష్ణ, రామాంజనేయులు, భరోసా సిబ్బంది పోలీసు సిబ్బంది ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా సాగు,తాగు నీరందించాలి

**సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు ఎం. కృష్ణ**

**నారాయణపేట ప్రతినిధి,డిసెంబరు 17 ప్రభాతవార్త :** నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం 60 జిఓను అమలు చేసి మక్తల్,నారాయణపేట కొడంగల్ నియోజకవర్గ ప్రజలకు జూరాల ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ద్వారా సాగు,తాగునీరు అందించాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా మక్తల్ డివిజన్, ఆత్మకూర్, అమరచింత, మండలాల ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి వినతి పత్రం క్యాంపు కార్యాలయంలో ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజాపంథా రాష్ట్ర నాయకులు ఎం. కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ప్రజలకు సాగు,తాగునీరు అందించేందుకు కృషి చేయాలని అన్నారు. అలాగే అధికారంలోకి వచ్చిన వెంటనే మక్తల్, ఆత్మకూర్‌లను రెవెన్యూ డివిజన్‌లాగా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అదికూడా ప్రజల చిరకాల ఆకాంక్ష. అట్లాగే జూరాల ప్రాజెక్టు, చంద్రగట్టు కోటలను పర్యాటక కేంద్రాలుగా చేయాలని, మక్తల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నూతన భవనాలు నిర్మించాలని గుంతలమయమైన రోడ్లను కొత్త రోడ్లను వేయాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి సలీం, సబ్ డివిజన్ కార్యదర్శి భగవంతు, ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు భుట్టో, నాయకులు సి.రాజు, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.భాస్కర్, చెరుకు సంఘం జిల్లా అధ్యక్షులు రాజప్ప, పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు సిద్ధు, ఎంపిటిసిలు హనుమంతు, హన్మమ్మ, సర్పంచ్‌లు వెంకట్‌రెడ్డి, కృష్ణయ్య, రైతు సంఘం నాయకులు చెన్నప్ప, బాబు, కనకరాయుడు,రాజు, పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్‌లు పాల్గొన్నారు.



ఎమ్మెలే శ్రీహరికి వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

## మక్తల్‌లో నూతనశకం ఆరంభం..

**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోకి వాకిటి శ్రీహరి అడుగుఘనంగా గణపతి పూజ, లక్ష్మిపూజ**



ఎమ్మెల్యేను ఆశీర్వదిస్తున్న అర్చకులు



పూజ నిర్వహస్తున్న ఎమ్మెల్యే

**నారాయణపేట ప్రతినిధి,డిసెంబరు 17 ప్రభాతవార్త :** నియోజకవర్గంలో నూతనశకం ఆరంభమైంది. మక్తల్ నియోజకవర్గ చరిత్రలో తొలిసారిగా మక్తల్ పట్టణానికి చెందిన వాకిటి శ్రీహరి ఎమ్మెల్యేగా చరిత్ర సృష్టించగా ఆదివారం గణపతిపూజ, లక్ష్మిపూజ, హోమం నిర్వహించి సతీసమేతంగా క్యాంపు కార్యాలయంలోకి అడుగుపెట్టారు. ఈసందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలకు చెందిన నేతలు, కార్యకర్తలు తరలివచ్చి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. వాకిటి శ్రీహరి నేతృత్వంలో మక్తల్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మక్తల్ నియోజకవర్గానికి త్వరలో జరగనున్న మంత్రివర్గ విస్తరణలో స్థానం దక్కి వాటికి శ్రీహరి మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. కార్యక్రమంలో నేతలు జడ్పీ ఛైర్‌పర్సన్ వనజ ఆంజనేయులుగౌడ్, నేతలు లక్ష్మారెడ్డి, గోపాల్‌రెడ్డి, కోళ్ళ వెంకటేష్, గణేష్‌కుమార్, రాజప్పగౌడ్, చెన్నయ్యసాగర్, ఎ. రవికుమార్, కావలి శ్రీహరి, రవికుమార్, కావలి రాజేందర్, నూరుద్దిన్, ఫయాజ్, కల్లూరి గోవర్ధన్, ఓబులేష్, మండలాల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయంలో మహాపడి పూజా...

**-హాజరైన ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 17 ప్రభాతవార్త:**ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి మహా పడి పూజా కార్యక్రమం ఆదివారం జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఉన్న ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు విజయ్‌కుమార్ శాస్త్రీ ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి సంప్రదాయ వస్త్రాధరణలో మాలాధరణ స్వాములతో కలిసి కలశాన్ని తలపై పెట్టుకొని పూజా కార్యక్రమానికి తీసుకొచ్చారు. అనంతరం స్వాములతో కలిసి విశేష పూజలు నిర్వహించారు. స్వాములకు, భక్తులకు ఎమ్మెల్యే స్వయంగా అన్న ప్రసాదం వడ్డించారు. ఆలయంలో అయ్యప్ప నామస్మరణ, భజనలు, కోలాటాలతో అయ్యప్ప, పాటలు పాడుతూ తమ భక్తిని చాటుకున్నారు. భక్తులతో అయ్యప్ప దేవాలయ పరిసరాలు మారుమోగాయి. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పసుపుల సుందర్, స్వాములు పసుపుల సుదర్శన్, జగన్మోహన్, కానపురం ప్రదీప్, గురుస్వాములు, కన్యస్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కూచకుళ్ల రాజేష్‌రెడ్డి

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి : సిఐ రామ్‌లాల్

**నారాయణపేట ప్రతినిధి,డిసెంబరు 17 ప్రభాతవార్త :** జాతీయలోక్ అదాలత్ ఈనెల 30వ తేదీ వరకు ఉన్నందున మక్తల్ సర్కిల్ పరిధిలోని బాధితులు రాజీ పడదగిన క్రిమినల్, సివిల్ కేసులతోపాటు, భూతగాదా, చిట్ ఫండ్, రోడ్డు ప్రమాద, వివాహ, కుటుంబ తగాదాలతో పాటు ట్రాఫిక్ కేసులకు సంబంధించి డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ కేసులు, వివిధ కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకోవాలని మక్తల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామ్‌లాల్ ఒక ప్రకటనలో తెలిపారు. వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయని, రాజీమార్గమే రాజమార్గమని సిఐ పేర్కన్నారు. లోక్ అదాలత్‌లో సామరస్య ధోరణితో రాజీ పడదగిన వివిధ కేసులపై న్యాయస్థానాల చుట్టు తిరగకుండా కేసులు పరిష్కారం చేసుకోవాలని సిఐ సూచించారు. క్షణికావేశంలో భార్యాభర్తల మధ్య, అన్నదమ్ముల మధ్య జరిగిన వివాదాలను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలని, అలాగే ఒకే గ్రామంలో నివాసం ఉండేవారు కేసులతో గొడవలు పెంచుకోవద్దని, రాజీమార్గం ద్వారా సఖ్యతగా ఉండాలని, జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సిఐ కోరారు.



## భగత్‌సింగ్ విగ్రహావిష్కరణను జయప్రదం చేయండి

**పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రతాప్**



**నారాయణపేట ప్రతినిధి,డిసెంబరు 17 ప్రభాతవార్త :** దేశ స్వతంత్ర సమరయోధుడు దేశంకోసం అతిచిన్న వయసులోనే ప్రాణాలర్పించిన షహీద్ భగత్‌సింగ్ విగ్రహావిష్కరణ 21 ధన్వాడ మండలం పాతపల్లి గ్రామంలో ఉంటుంది. కావున యువకులు, విద్యార్థులు,మేధావులు అధిక సంఖ్యలో హాజరై షాహిద్ కామ్రేడ్ భగత్‌సింగ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రగతిశీల యువజన సంఘం నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రతాప్‌లు కోరారు. కోటకొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో షాహిద్ భగత్‌సింగ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రగతిశీల జనసంఘం జిల్లా ఉపాధ్యక్షులు సలీం, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇస్మాయిల్, పిడిఎస్‌యు నాయకులు రియాజ్ అంజి, నవీన్, రాకేష్, భానుప్రకాష్, నవాజ్‌గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## బాలసదన్ పరిశుభ్రంగా ఇంటి వాతావరణం కల్పించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్**




**నారాయణపేట ప్రతినిధి,డిసెంబరు 17 ప్రభాతవార్త :** ఆదివారం పట్టణంలోని బాలసదన్, వృద్ధాశ్రమాలను అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ సందర్శించారు. బాలసదన్‌లో వసతి ఏర్పాట్లుపై అడిగి తెలుసుకున్నారు. వృద్ధాశ్రమంలో వృద్ధులకు కల్పిస్తున్న సౌకర్యాలు, భోజన వసతి ఏర్పాట్లపై వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం కల్పించే అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి అదనపు కలెక్టర్ సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో బాలసదన్, వృద్ధాశ్రమ నిర్వాహకులు,అధికారులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కలసి సహపంక్తి భోజనం చేస్తున్న అదనపు కలెక్టర్

## నియోజకవర్గంలో విద్య, వైద్యం, ఉపాధి కల్పనకు పెద్దపీట

**కల్వకుర్తి, డిసెంబర్ 17 ప్రభాతవార్త:**కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారా యణరెడ్డి అన్నారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని టీఎస్ యూటీఎఫ్ భవన్‌లో జరిగిన ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సం ఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని విద్యార్థులకు నాణ్యమై న విద్య, ప్రజలకు మెరుగైన వై ద్యం అందిస్తానని ఎమ్మెల్యే పేర్కొ న్నారు. తన ప్రధాన లక్ష్యం కల్వ కుర్తి సమగ్రాభివృద్ధిని ఆయన సూచించారు. 100 పడకల ఆసుపత్రిని పూర్తి చేసి కల్వకుర్తి నియోజ కవర్గ పరిసర ప్రజలకు ఉన్నతమైన వైద్యులతో మెరుగైన వైద్య సదుపాయాలు అందించడమే తన కర్తవ్యమన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా నియోజకవర్గంలోని రైతాంగానికి సాగునీరు అందించేందుకు కృషి చేస్తానన్నారు. గత ప్రభుత్వంలో అపరిష్కృతంగా ఉన్న అంగన్‌వాడీ కార్య కర్తల, భవన నిర్మాణ రంగ సమస్యలను పరిష్కరిస్తానని ఆయన అన్నారు. నియోజకవర్గంలో నిర్వ హించే అక్రమ ఇసుక రవాణాను అరికడుతానన్నారు. అంగన్‌వాడీ, సీఐటీయూ తదితర ప్రజా సంఘాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీ సుకెళ్లి పరిష్కరించేందుకు తన వం తు కృషి చేస్తానన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయ ణరెడ్డిని పలువురు ప్రజా ఉద్యోగ అంగన్‌వాడీ, సీఐటీయూ ప్రధాన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా స న్మానించారు. కార్యక్రమంలో కాంగ్రె స్ పార్టీ అధికార ప్రతినిధి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, కౌన్సిలర్లు బాలునాయక్, ఏజాస్, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఉపాధ్యాయ సంఘం నాయకులు ఏపీ మల్లయ్య, చిన్నయ్య, వెంకటేశ్వర్లు, నరసింహా, జంగయ్య, శ్యామలయ్య, జమున శ్రీకాంత్, సంతుయాదవ్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం